# ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 09 | ఏప్రిల్ | 2024 పేజీలు 8





## ప్రజా ఉద్యమ గొంతుకనవుతా..



-ప్రజా తోడ్పాటు మరువ లేనిది
-ఆత్మీయ సమావేశంలో కూనంనేని

2లో












# ప్రజా ఉద్యమ గొంతుకనవుతా..




**ప్రజాపక్షం/ ఖమ్మం :** శాసన సభలో కమ్యూనిస్టు పక్షాన ఏకైక శాసన సభ్యుడినైనా ప్రజా గొంతుకగా పని చేస్తానని సిపిఐ రాష్ట్ర కార్య దర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలి పారు. కొత్తగూడెం నియోజక వర్గంలో గెలుపు కోసం అనేక మంది వివిధ రూపాలలో తోడ్పాటు నందించారని ఆ తోడ్పాటు మరువలేనిద న్నారు. స్థానిక ఎస్ పార్కు హోటల్‌లో కూనంనేని ఆత్మీయులతో సమా వేశం నిర్వహించారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి గరికపాటి వెంక ట్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ కమ్యూనిజం అంతమవుతుందని కమ్యూనిస్టు పార్టీలకు మనుగడ లేదని కొందరు ప్రచారం చేస్తున్నారని కొత్తగూడెం నుంచి తాను సిపిఐ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు కమ్యూనిస్టు వ్యతిరేకులు సైతం తాను గెల వాలని ఆకాంక్షించారని ఆయన తెలిపారు. పలు విధాలుగా సహాయ సహకరాలను అందించారని తన గెలుపును వారి గెలుపుగా భావించార న్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో వ్యాపార, రాజకీయ, ఉద్యోగులలో కమ్యూనిస్టు వ్యతిరేకత అంతగా కనపడదని ఏ పార్టీలో ఉన్నా కమ్యూ నిస్టులు మంచిని కోరుకుంటారని కూనంనేని తెలిపారు. కొందరు కమ్యూనిస్టుల పని అయిపోయిందని కమ్యూనిస్టు పార్టీలకు మనుగడ లేదని ప్రచారం చేస్తున్నారని కానీ పంచభూతాలు ఉన్నంత కాలం, ఈ భూమిపై మనిషి మనుగడ ఉన్నంత కాలం కమ్యూనిస్టు పార్టీల అవ సరం ఉంటుందని, కమ్యూనిస్టుల అవసరం ఉన్నంత కాలం కమ్యూ నిస్టు పార్టీ ఉంటుందన్నారు. సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరా లన్న, హక్కులు రక్షించబడాలన్న కమ్యూనిస్టుల ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీల విస్తరణకు కృషి చేస్తానని భవిష్యత్తులో ఒక్క స్థానం కాకుండా అనేక గొంతుకలు చట్ట సభలలో వినిపించేందుకు నా వంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఎన్నికలలో ధన ప్రభావం పెరిగి పోయిందని అందుకే దామాషా ప్రతిపాదికన ఎన్నికలు నిర్వహించాలని కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రజల కోసమే వినియోగిస్తానని ప్రజల సమ స్యలు పరిష్కరించడానికి ఒక ఆయుధంగా పనిచేస్తానని తెలిపారు. తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగానే జీవిస్తానని కూనంనేని తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడమే లక్ష్యంగా పనిచేస్తున్నా నని ఇటీవల కాలంలో రాష్ట్రం మొత్తంలో కమ్యూనిస్టు పార్టీ పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారని కూనంనేని తెలిపారు. పలు సందర్భా లలో, పలు ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో కమ్యూనిస్టు పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో డాక్టర్ వై. ప్రసాద్, ఐఎల్ నాయకులు పోట్ల మాధవరావు, పి. పట్టాబి, ఐఎంఎ అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ రావు, కార్యదర్శి జగదీష్, చైతన్య విద్యా సంస్థల బాధ్యులు శ్రీధర్, వివిధ వర్గాల ప్రముఖులు బత్తినేని రాకేష్, బత్తినేని నీరజ, గుర్రం ఉమామహేశ్వరరావు, డాక్టర్ కిషన్, శేషగిరి, లతీఫ్, రెజొనెన్స్ నాగేంద్రకుమార్, శ్రీనివాస్, బాలాజీ రవి ప్రసంగిం చగా సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, ఎస్‌కె సాబీర్ పాషా, మహ్మద్ మౌలానా, దండి సురేష్, వివిధ వర్గాల ప్రము ఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేనిని పలువురు పూలమా లలు, శాలువలతో ఘనంగా సత్కరించారు.

# బోనకల్‌లో యువకుల వీరంగం

**-గంజాయి మత్తులో తరచూ దాడులు**
**-ఉదాసీన వైఖరిలో పోలీసులు**





**ప్రజాపక్షం/ ఖమ్మం :** గంజాయి మత్తులో యువకులు వీరంగం సృష్టి స్తున్నారు. ఎక్కడో ఓ చోట ఎప్పుడో జరిగిందనుకుంటే పొరపాటే. ఇటు వంటి ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. వ్యక్తుల పైనా, వాహనాల పైనా దాడులు చేస్తున్నారు. రోడ్ల వెంట హల్‌చల్ చేస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. బోనకల్ మండలంలో ఈ సంస కృతి గ్రామాలకు పాకుతుంది. నెల రోజుల క్రితం ఆళ్లపాడు గ్రామంలో ఎక్కడ నుంచో వచ్చిన ఐదుగురు యువకులు మత్తులో దారిన వెళ్లే వాహ నంపై దాడి చేయడానికి ప్రయత్నించారు. అసభ్యంగా మాట్లాడుతూ ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే దాడి చేసేందుకు సైతం వెనుకా డడం లేదు. ఆళ్లపాడు గ్రామంలో మత్తులో యువకుల హల్‌చల్ చూసి పలువురు భయాందోళనకు గురై పోలీసులకు ఫోటోలు, ఆటో నెంబ ర్లతో సహా సమాచారం ఇచ్చారు. ఇంత వరకు అది ఏమైందో తెలి యదు. ఆదివారం విపరీతంగా గంజాయి సేవించి మత్తులో ఉన్న ఐదా రుగురు యువకులు బోనకల్‌లో హడావుడి సృష్టించారు. ఏమి జరి గిందో కానీ గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్యం చేయా లని డిమాండ్ చేశారు. యువకుడు గాయపడ్డాడన్న మానవత ధృక్ప థంతో మేఘశ్రీ ఆసుపత్రి వైద్యులు చికిత్స నందిస్తుండగా మత్తులో అలా కాదు ఇలా ఇలా కాదు అలా అంటూ వైద్యులను ఇబ్బందులు పెట్టారు. వైద్యం చేయకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు.ఈ క్రమంలో యువ కులను వారించబోగా ఆసుపత్రి సిబ్బంది పై దాడి చేయడం, సెల్‌ఫోన్లు గుంజుకోవడం, ఆసుపత్రి ఫర్నీచర్ ధ్వంసం చేయడం చేశారు. పోలీ సులు ఇటువంటి వ్యక్తుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్న ఆరో పణలు వినవస్తున్నాయి. సరైన రీతిలో స్పందించకపోవడం వల్లే ఇటు వంటి దాడులు చేస్తున్నారని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నా రనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా పోలీస్ శాఖ తగు రీతిలో స్పందించాలని లేని పక్షంలో యువకులు మరింతగా రెచ్చిపోయే అవ కాశం ఉందని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఫిర్యాదు చేసిన సమయంలో పోలీస్ శాఖ సరైన రీతిలో స్పందించడం లేదన్న ఆవేదనను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

## రెజొనెన్స్‌లో ఘనంగా ఉగాది వేడుకలు




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో తెలుగు సంవత్సరాది (ఉ గాది) వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు వారికి అత్యంత ప్రీతిపాత్రమైన తెలుగు సంవత్సరాదైన ఉగాది పండుగను విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి మామిడి తోర ణాలను తరగతి గదులకు అలంకరించి నవ వసంతాన్ని స్వాగ తిస్తూ షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి ని తమ స్నేహితు లకు, ఉపాధ్యాయులకు పంచుతూ శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. పంచాంగ శ్రవణం ఎంతో ఆకట్టుకుంది. చిరునవ్వులను చిందిస్తూ ఎంతో ఉత్సాహంగా కేరింతల నడుమ ఉగాది పండు గను విద్యార్థులు సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి, స్కూల్ ప్రధానో పాధ్యాయులు ఎం. ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో ఉగాది వేడుకలు




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశా లలో శ్రీక్రోధి నామ తెలుగు సంవత్స రాది ఉగాది పర్వదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. నూతన తెలుగు సంవత్సరానికి సాంప్ర దాయ సిద్ధంగా విద్యార్థులు స్వాగతం పలికారు. పాఠశాలను మామిడి తోర ణాలతో అందగా ముస్తాబు చేసి సాంప్రదాయ వస్త్రధారణలో చిన్నారులు కనువిందు చేశారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని విద్యార్థులు ఆరగించి తెలుగు సాంప్రదాయాన్ని ప్రతిబిం బించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ శ్రీక్రోధి నామ తెలుగు సంవత్సరాదిలో ప్రతి ఒక్కరిలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞలో ఉగాది వేడుకలు




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో ఉగాది, రంజాన్ వేడు కలను సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకల్లో చిన్నారులు వివిధ సాంప్రదాయ వస్త్రాలలో పాల్గొన్నారు. హిందూ, ముస్లింల ఐక్యతను తెలియజే యడం కోసం రంజాన్, ఉగాది పండుగలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠ శాల డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, కె. నీలిమ లు మాట్లాడుతూ తమ పాఠశాలలో ఉగాది, రంజాన్ పండుగలను ఒకే రోజు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భారతదేశం అనేది అనేక సంస్కృతుల సమ్మేళనంగా పిలవబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆర్‌వి నాగేంద్రకుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో అన్నదానం



**ప్రజాపక్షం/ మధిర :** జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు కుమా రుడు లింగాల అభ్యుదయ్ పుట్టిన రోజు సందర్భంగా బిఆర్‌ఎస్ యువ జన విభాగం ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. పట్టణంలోని ఆదరణ ఫౌండే షన్, మదర్ థెరిస్సా మానసిక వికలాంగుల కేంద్రంలోని అనాధలకు, మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ కోన నరేం ద్రరెడ్డి, పట్టణ యువజన నాయకులు ముత్తవరపు ప్యారీ, నాయకులు అబ్బూరి రామన్, విద్యార్థి విభాగం నాయకులు వాల్మికి పవన్, దిల్, టినేష్, వేల్పుల శివ, కిట్టు, హన్మంతరావు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా కంట్రోల్ రూమ్ ఏర్పాటు




**ప్రజాపక్షం/ మధిర :** ప్రస్తుత వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని మధిర మున్సిపాల్టీ కార్యాల యంలో సోమవారం మంచినీటి సరఫరా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. మధిర మున్సిపాల్టీలో మంచినీటి ఎద్దడి నివారణకు, మంచినీటి సమస్యలపై సత్వర పరిష్కారానికై కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయటం జరిగిం దని కమీషనర్ తెలిపారు. పట్టణ ప్రజలు తాగునీటి సమస్యలు ఏమైనా ఉంటే 9963386850 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ నరేష్‌రెడ్డి, మేనేజర్ రవీంద్ర, మున్సిపల్ ఆర్ఐ రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## బెస్ట్ ఫెర్ఫార్మన్స్ అవార్డు అందుకున్న శ్రీపాద జగదీష్



**ప్రజాపక్షం/మధిర :** ఇండియన్ ఓవర్సిస్ బ్యాంక్ 88 సంవత్సరాల స్నాతకోత్సవం సందర్భంగా 202324జాతీయ స్థాయిలో మధిరకు చెందిన గోల్డ్ అప్రైజర్ శ్రీపాద జగదీష్ బెస్ట్ ఫెర్ఫార్మన్స్ అవార్డును అందుకున్నారు. మధిరలోని ఓవర్సిస్ బ్యాంకులో గోల్డ్ అప్రైజర్‌గా అత్యుత్తమ సేవలందించిన శ్రీపాద జగదీష్‌కు జాతీయస్థాయిలో బెస్ట్ ఫెర్ఫార్మన్స్ అవార్డు రావటం పట్ల మధిర ఐఓబి మేనేజర్ టి.సంగీత్, సిబ్బంది, బ్యాంక్ వినియోగదారులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# బిఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



**-రైతులను మోసం చేసిన కాంగ్రెస్**
**-బిఆర్‌ఎస్ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామ**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** బిఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని బిఆర్‌ఎస్ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామ నాగేశ్వరరావు తెలిపారు. తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను మోసం చేసిందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం రఘునాథపాలెం మండలంలోని చిమ్మపుడి గ్రామంలో బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం వైస్ ఎంపిపి గుత్తా రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలకు కాంగ్రెస్ మొండి చేయి చూపించిందన్నారు. కాంగ్రెస్ మెడలు వచ్చి పథకాలు అమలు చేయించేందుకు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌ను గెలిపించాలన్నారు. బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు కంకణబద్ధులై అందరు కలిసి మెలిసి పని చేసి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం బిఆర్‌ఎస్ ఎంపిలను గెలిపించుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు. కాంగ్రెస్, బిజెపి నుంచి గెలిచిన ఎంపిలు ఏనాడు జిల్లా గురించి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. కేంద్రం నల్ల చట్టాలు తీసుకు వచ్చి మీటర్లు పెట్టాలని చూస్తే కోట్లాడి అడ్డుకున్నామన్నారు. రూ. 8వేల కోట్ల విలువైన రాష్ట్ర రహదారులను తన హయాంలో జాతీయ రహదారులుగా మార్చామన్నారు. ఎంఎల్‌సి, బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ నామ నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే రాబోయే ఐదేండ్లు కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉంటారన్నారు. నామను గెలిపించి కేసిఆర్‌కు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరునాయక్, నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, మద్దినేని వెంకటరమణ, కుర్రా భాస్కర్‌రావు, మాధంశెట్టి హరిప్రసాద్, మెంటెం రామారావు, నున్నా శ్రీనివాసరావు, పిన్ని కోటేశ్వరరావు, దొంతు సత్యనారాయణ, శ్రీను, చెన్నబోయిన సైదులు, భద్రయ్య, కోటేశ్వరరావు, వివిధ గ్రామాల నాయకులు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## 500 అడుగుల గ్రానైట్ రాయి వితరణ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రఘునాథపాలెం మండల పరిధిలోని రాంక్యాతండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ సమేత శ్రీ రామాలయ నిర్మాణంకు 500 అడుగుల గ్రానైట్ రాయిని వితరణగా అందించారు. మండల పరిధిలోని రేగులచలక గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు యండపల్లి సత్యం ఆలయ నిర్మాణం కొరకు 500 అడుగుల గ్రానైట్ రాయిని వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అఫ్జల్, తారా చంద్, దారవత్ లక్ష్మణ్, తేజావత్ మోతీలాల్, జాటోత్ రవి, గుగులోత్ రాంలాల్, ఇస్లావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎపిడి



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను సోమవారం ఎపిడి వెంకటపతిరాజు, తల్లాడ ఎంపిడిఓ చంద్రమౌళి పరిశీలించారు. ఈసందర్భంగా కూలీలకు పలు సూచనలు చేశారు. కొలతల ప్రకారం పనులు చేయాలని, అలా చేస్తే ప్రభుత్వం నిర్ణయించిన రేటు రూ.350 వస్తాయన్నారు. కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, నీడ కోసం తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కూలీలందరూ ఉదయాన్నే వస్తే కూలీ అధికంగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ కోటయ్య, టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ, గ్రామ కార్యదర్శి పి.వేణు, ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి



**జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** లోక్‌సభ ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్ నూతన కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఖమ్మం లోక్‌సభ నియోజక వర్గ ఏడు సెగ్మెంట్ల సహాయ రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ సహాయ కేంద్రాల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోలింగ్ సిబ్బంది రెండవ విడత శిక్షణ, ఓటరు నమోదు, ఇవిఎం స్ట్రాంగ్ రూముల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని ముందస్తు చర్యల్లో వేగం పెంచాలన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో విఐపి ఓటర్లను మార్క్ చేయాలని, విఐపి ఓటరు నమోదు జాబితాలో లేనిచో వెంటనే నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా 18 19 సంవత్సరాల వయస్సు గల వారు నాలుగు శాతానికి తక్కువ ఉంటే దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టి ఓటరు నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 18 నుండి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని నామినేషన్లకు సంబంధించి సామాగ్రి, ఎలక్షన్ కమిషన్ నుండి నామినేషన్ ప్రింటెడ్ పత్రాలు మంగళవారం రానున్నాయన్నారు. ఇట్టి బ్లాంక్ నామినేషన్ పత్రాలు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసి పోటీ చేసే అభ్యర్థి, ప్రపోజర్ల ఓటు హక్కు ఉన్నది లేనిది చూడటం, నామినేషన్ పత్రాల పూరింపు, జత చేయు పత్రాలపై అవగాహన కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్లు, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, అబ్సెంటీ ఓటర్లు, 88 సంవత్సరాలు దాటిన సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, ఎస్సెన్షియల్ సర్వీసెస్‌లో పని చేసే వారికి ఫారం 12, 12 ఎ తీసుకోవాలన్నారు. ఎన్‌జిఎస్ పోర్టల్ నుండి ఎవరు ఎక్కడ పని చేయుచున్నది నివేదిక తీసుకుని దాని ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. గత ఎన్నికల్లో హోం ఓటింగ్ సౌకర్యం కల్పించిన వారికి తిరిగి కల్పించాలన్నారు. మే మూడు నుండి హోం ఓటింగ్ చేపట్టనున్నట్లు దీనికి అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సెగ్మెంట్లలో ఇవియంలను భద్రపర్చుటకు స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్లను భద్రపర్చడానికి మండల స్థాయిలో భద్రతతో కూడిన స్ట్రాంగ్ రూమును ఏర్పాటు చేయాలన్నారు. సువిధ అనుమతులు నిర్ణీత కాల వ్యవధిలోగా జారీ చేయాలన్నారు. ఈ సమీక్షలో శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజు, జెడ్పిసిఈవో వినోద్, డిఆర్‌డివో సన్యాసయ్య, జిల్లా ఉపాధి కల్పనాధికారి కె. శ్రీరాం, కలెక్టరేట్ ఏవో అరుణ, పర్యవేక్షకులు మదన్‌గోపాల్, సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల కవాతు



**ప్రజాపక్షం/కొణిజర్ల :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలపరిధిలోని తనికెళ్లలో సోమవారం కొణిజర్ల ఎస్సై జక్కుల శంకర్‌రావు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కలిసి పోలీస్ కవాతు నిర్వహించారు. గ్రామంలో ఊరు చివరినుంచి జిల్లాపరిషత్ రోడ్డుప్రధాన రహదారివెంట రాష్ట్రీయ ప్రధాన రహదారి వరకు పోలీసు అధికారులు , సిబ్బంది , సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శంకర్‌రావు మాట్లాడుతు ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవడం కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. భయభ్రాంతులకు , ప్రలోభాలకు గురికావద్దని అన్నారు. కుల , మత , పేద , ధనిక అనే తేడా లేకుండా ఓటుహక్కు అందరికి సమానమని పేర్కొన్నారు. ఓటు అనే పవిత్ర ఆయుధాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కారేపల్లి మండలంలో పర్యటించాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సోమవారం జూలురుపాడులో మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు కారేపల్లి మండల పర్యటనకురావాలని కోరారు. త్వరలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రోగ్రాం పెట్టుకుందామని అన్నారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ నాయకత్వంలో కలిసిపనిచేయాలని కోరుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఇమ్మడిని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, కాంగ్రెస్ మండల నాయకులు తోగూర శ్రీనుపాల్గొన్నారు.

# సంపూర్ణ గ్రామ వికాసం మోడీతోనే సాధ్యం



**- ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు**

**ప్రజాపక్షం/ మధిర :** మరోసారి మోడీ నేతృత్వంలోనే బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే అన్ని గ్రామాలు సంపూర్ణ అభివృద్ధి చెందుతాయని ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం ఎర్రుపాలెంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే మురికి కాల్వలు, సిసి రోడ్లు, వీధిలైట్లు, స్మశాన వాటికలు నిర్మాణం చేయటం జరిగిందని తెలిపారు. తెలంగాణ సరిహద్దుగా ఉన్న మధిర నియోజక వర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, ఖమ్మం ఎంపిగా తనను గెలిపిస్తే మధిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్రంలో మూడోసారి మోడి ప్రభుత్వం రావాలంటే కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. అనంతరం జమలాపురం గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన బూత్ అధ్యక్షుడు ఇత్తడి రమేష్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నూతక్కి నర్సింహారావు, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** గ్రామపంచాయతీ కార్మికుల 8 నెలల పెండింగ్ వేతనాలుచెల్లించాలని సింగరేణి మండలం ఎంపిడివో కు తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సింగరేణి మండలంలో 41 గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న 131 మంది పంచాయతీ కార్మికులకు గత సంవత్సరంలో సెప్టెంబర్ నెల నుండి 2024 మార్చి నెల వరకు, సమ్మెకాలపు వేతనం పెండింగ్‌లో ఉందని, గత 8 నెలల నుండి వేతనం లేక తీవ్ర అధిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దసరా, దీపావళి, సంక్రాంతి, శివరాత్రి పండుగలు జరుపుకోకుండా పస్తులు ఉండే పరిస్థితి వచ్చిందన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చినా మార్పు రాలేదని అన్నారు. తమకు వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, యాదగిరి, రాంబాబు, బ్రహ్మం, అశోక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి సెర్ప్‌లో ఉపాధికి జాబితా సిద్ధం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని ఐకెపిసెర్ప్ ఆధ్వర్యంలో జీవనోపాధుల కోసం మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి స్వయం సహాయక సంఘాల, గ్రామ సమైక్యల నుంచి 1500 మందిని మొదటి విడతగా ఉపాధికి శిక్షణ కొరకు మరియు ఆర్థికంగా రుణాలను ఇచ్చి బలపడేందుకు జాబితా సిద్ధం చేసినట్లు జిల్లా తనిఖీ అధికారి జనార్ధన్, ఏపిఎం వెంకట్రామారావులు తెలిపారు. గ్రామ సమైక్యల నుంచి ప్రభుత్వం ద్వారా ఆర్థికంగా రుణాలను అందించేందుకు టైలరింగ్, కూరగాయల, పెంపకం, కిరాణా దుకాణం, బ్యూటీ పార్లర్ ,ఫ్యాన్సీ, కూరగాయల దుకాణం నాటు కోళ్ల పెంపకం లాంటి చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు మండలంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు వివరాలను సేకరించడం జరిగిందని మొదటి విడతగా వారికి శిక్షణ ఇచ్చి ఆర్థికంగా రుణాలను అందించేందుకు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. కల్లూరు మండలం స్త్రీశక్తి భవనంలో వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్తి వివరాలను తెలియపరిచారు.

## పని చోటే ఉపాధి కూలీలకు వైద్య పరీక్షలు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేసే కూలీలకు వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు అందిస్తున్నారు. మండలం లోని మంగాపురంతండా లో కూలీలు పని చేసే చోటకు వెళ్లి కూలీల ఆరోగ్య యోగ, క్షేమాలను అడిగి తెలుసుకుని పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నారు. అదే విధంగా ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల ను అందించారు. ఈ సందర్భంగా వైద్య శాఖ సూపర్‌వైజర్ సుగుణ మాట్లాడారు....ఎండ తీవ్రత బాగా ఉన్నందున్న అవసరమైతే తప్ప బయటకు రావద్ధని సూచించారు. ఎండలు విపరీతంగా పెరుగుతున్నందున్న చాలా ప్రమాదం అన్నారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో కూలీలు పని చేసే చోటకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గొపెమ్మ, ఆశా కార్యకర్తలతు సుజాత, కృష్ణకుమారి, విజయ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కవి వీరబాబుకు ఉగాది పురష్కారం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అనాసాగారం గ్రామానికి చెందిన ప్రముఖ కవి, మాజీ సర్పంచ్ చిలకబత్తిని వీరబాబు ను ఉగాది విశిష్ట సాహితి పురష్కారం ను అందుకున్నారు. ఖమ్మం , భద్రాధి కొత్తగూడెం, మహబూబుబాద్ జిల్లాల స్తాయిలో వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో కవి సమ్మేణం నిర్వహించారు. ఈ సమ్మేళనం లో కవి చిలకబత్తిని వీరబాబు ప్రతిభ కనపరిచారు. దీంతో ఉపాది పురష్కారం తో ఘనంగా సన్మానించారు. సినీ గేయ రచయిత సాధనాల వెంకటనాయుడు చేతుల మీదుగా పురష్కారం ను అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కవులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...అందరి సహకారంతో కవిగా రాణిస్తున్నట్లు పేర్కోన్నారు.

## నేలకొండపల్లిలో ఫోన్ ట్యాంపింగ్ కలకలం...!

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** రాష్ట్రంలో సంచలనం కలిగించిన ఫోన్ ట్యాంపింగ్ ఖమ్మం జిల్లా లో కలకలం సృష్టించింది. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం కు సమీపంలోని ఓ మామిడి తోటలోని గెస్ట్‌హౌజ్ ను కేంద్రం గా చేసుకుని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఫోన్ ట్యాంపింగ్ లు జరిగినట్లు స్పెషల్ ఇన్విస్టిగేషన్ బ్యూరో అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. సోమవారం ఖమ్మం జిల్లా లోని నేలకొండపల్లి మండలం లో ఎస్ఐబీ అధికారులు వచ్చినట్లు సోషల్ మీడియా లో ట్రోల్ అవుతుంది. పాలేరు నియోజకవర్గం లోని పలువురు రాజకీయ నేతలు, వివిధ శాఖల అధికారులు , కాంట్రాక్టర్లు ఫోన్‌లు ట్యాంపింగ్ చేసినట్లు సోషల్ మీడియా లో వైరల్ అవుతుంది. కాగా నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఉన్న మామిడి తోటలలో జరిగి ఉండవచ్చునని చర్చ సాగుతుంది. సంబంధిత అధికారులు క్షేత్ర స్తాయిలో ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలోనే సంచలనం గా మారిన ఫోన్ ట్యాంపింగ్ విషయం ఒక్కసారిగా ఖమ్మం జిల్లా వైపు రావటంతో పెద్ద చర్చంశనీయంగా మారింది. ఇటీవల నల్లగొండ జిల్లాలోని గుర్రంపోడు మండలం లోని ఓ మామిడి తోటను కూడ తనీఖీలు చేసినట్లు తెలుస్తుంది. మొత్తం మీద నేలకొండపల్లి మండలం ఫోన్ ట్యాంపింగ్ లో ఒక్కసారిగా తెరపైకి రావటంతో చర్చంశనీయంగా మారింది. కానీ ఈ విషయం పై స్తానిక పోలీసులను వివరణ కోరగా వారు ధృవీకరించలేదు.

## గంజాయి రవాణా నిర్మూలనకు పటిష్ట చర్యలు

### మల్టీజోన్ ఐజిపి ఏవీ రంగనాథ్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** గంజాయి రవాణా, విక్రయాల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని మల్టీజోన్ 1 ఐజిపి ఏవీ రంగనాథ్ తెలిపారు. గంజాయి నియంత్రణపై ఐజిపి ఏవీ రంగనాథ్ వివిధ జిల్లాల పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్‌పిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ డిస్ట్రిక్ట్, స్టేట్ సరిహద్దు రాష్ట్రాల పోలీస్ అధికారుల సమన్వయం, సమాచార మార్పిడితో గంజాయి అక్రమ రవాణా లింక్‌లను బ్రేక్ చేయాలని ఇందు కోసం అవసరమైన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధానంగా గంజాయి మూలాలను కనిపెట్టి కట్టడి చేయడంతో పాటు వివిధ మార్గాలలో చేస్తున్న రవాణాపై దృష్టి సారించి తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన నిందితులకు న్యాయస్థానంలో పడిన శిక్షలను పరిగణలోకి తీసుకోని దర్యాప్తులో ముందుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో 170 కేజీల గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన కేసులో పకడ్బందీ ఛార్జ్‌షీట్ తో నలుగురికి 20 ఏళ్ల జైలుశిక్ష, జరిమానా పడేలా చేసిన ఖమ్మంజిల్లా పోలీసులను ఐజిపి అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు, అడిషనల్ డిసిపి అడ్మిన్ సురేష్‌కుమార్, ఏసిపిలు రమణమూర్తి, భోజరాజు, మల్లయ్య, సిఐలు పాల్గొన్నారు.

## హరితహారం పరిరక్షణ బాధ్యత కార్యదర్శులదే..



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని హరితహారం లో భాగంగా నర్సరీలు రోడ్డు ఇరువైపుల వేసిన మొక్కలు పల్లె ప్రకృతి వనములు డంపింగ్ యార్డ్ స్మశాన వాటికల నిర్వహణ బాధ్యత పూర్తిస్థాయిలో పంచాయతీ కార్యదర్శులదేనని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. కల్లూరు మండల పరిధిలోని చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, పేరువంచ గ్రామాలలో పల్లె ప్రకృతి వనములు అదే విధంగా తాళ్లూరు, వాచ్యనాయక తండా, పాయపూర్, చెన్నూరు తదితర గ్రామాలలో రోడ్డు ఇరువైపులా దగ్ధమైన హరితహారం మొక్కలను రక్షణలో నిర్లక్ష్యం ఉందని మరియు హరితహారం లో భాగంగా నిర్వహిస్తున్న నర్సరీలు మొక్కలు పెంపకాలు పరిరక్షణ బాధ్యత పూర్తిస్థాయి లో కార్యదర్శులదే నని ఎంపీడీవో వివరించారు. మరియు ఉపాధి హామీ సౌకర్యాల బాధ్యత కూడా కార్యదర్శులదేనని పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు ముచ్చవరం, పాయ్‌పూర్ గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో ఎంపీడీవో మాట్లాడుతూ రోజు వారిగా 300 కూలి పడేవిధంగా అవగాహన కల్పించారు. విధులు నిర్వహణ అభివృద్ధి పథకాలు సంక్షేమ పథకాలు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు ప్రాథమిక పాఠశాలలో మంచినీటి సౌకర్యలేక విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు 53 మంది విద్యార్థులు ఉన్నారు. దీనికి గాను పాఠశాలలో మంచినీటి సౌకర్యలేనందున సమీపంలో ఉన్న చేతి పంపు వద్దకు వెళ్లి మంచినీరు తాగాల్సి వస్తుంది. గత సంవత్సరం క్రితం మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ఈ పాఠశాలకు నిధులు మంజూరు అయ్యాయి. పనులు పూర్తికానందన మంచినీరు కొరకు బయటకు వెళ్లి తాగాల్సి వస్తుంది. దీంతో విద్యార్థిని విద్యార్థులు మండే ఎండలకు దాహార్తిని తీర్చుకునేందుకు విద్యార్థులు బయటకు వెళ్లి తాగుతున్నారు. ఈ విషయమై స్థానిక ప్రధానోపాధ్యాయులను వివరణ కోరగా పనులు పూర్తికాలేదని చివరి దశలో ఉన్నాయని మరికొద్ది రోజులలో పూర్తికాగానే కనెక్షన్ ఇప్పిస్తామని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. మన ఊరు మనబడి పనులు నిధులు మంజూరై సంవత్సరం దాటిన కూడా పనులు పూర్తి చేయడంలో సంబంధిత గుత్తేదారు పనులు చేయడంలో ఆలస్యం చేయడం వలన పిల్లలు మంచినీటి కొరకు ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు త్వరితగతిన పూర్తి చేసి మంచినీరు అందించాలని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## ఆర్టీసీ కార్గో ద్వారా భద్రాద్రి రామయ్య తలంబ్రాలు



**-రూ.151 చెల్లిస్తే నేరుగా ఇంటికే పంపిణీ**
**-పోస్టర్ ఆవిష్కరించిన డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి**

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రమూర్తి కళ్యాణ తలంబ్రాలు రూ. 151/ లకే ఇంటి వద్దకు ఆర్టీసీ కార్గో ద్వారా అందించడం జరుగుతుందని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తెలిపారు. సోమవారం డిపో కార్యాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ ముత్యాల తలంబ్రాల పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఈనెల 17న భద్రాచలంలో జరిగే శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం వెళ్ళలేని భక్తుల సౌకర్యం టిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ ద్వారా కేవలం 151 రూపాయలతో నేరుగా ఇంటి వద్దకు ముత్యాల తలంబ్రాలను అందించనున్నట్లు ఆమె తెలిపారు. రూ. 151/ చెల్లించి మొదటి బుకింగ్ చేయటం జరిగింది. ఎంతో ప్రాధాన్యత ప్రాముఖ్యత కలిగిన గోటి తలంబ్రాలు పొందేందుకు సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సత్తుపల్లి డిపో లాజిస్టిక్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ 9154298585 ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, సూపరిడెంట్ రాములు, బాబురావు, పీపీ రావు, కార్గో ఎగ్జిక్యూటివ్ ఎస్కే మునీర్ పాషా, కిరణ్ బాబు, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు ప్రజాసేవ కోసం పని చేయాలి

### ఎమ్మెల్యే కూనంనేని



**ప్రజాపక్షం/సుజాతనగర్:** ప్రజా ప్రతినిధులు ప్రజల కోసం పనిచేయాలని ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం నూతనంగా ఎన్నికైన ఎంపీపీ గా ఎన్నికైన సిపిఐ అభ్యర్థి భూక్య పద్మావతిని ఎన్నికకు సహకరించిన ఎంపీటీసీలను శాలువాలతో మండల కేంద్రంలోని రజబ్ అలీ భవన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ గల పార్టీగా సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం మరింతగా కృషి చేస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో సిపిఐ మరింత బలపడుతుందని రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ని ప్రజల ఆదరిస్తున్నారని వారు అన్నారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ 2019 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సిపిఐ పొత్తులో భాగంగా జడ్పిటిసి గా కాంగ్రెస్ అభ్యర్థిని సిపిఐ అభ్యర్థిగా ఎంపీపీ కావాలని కోరారు. కొన్ని వారి కారణాలవల్ల ఆనాడు జరగకపోయినా ఇప్పుడు కాంగ్రెస్ ఎంపీటీసీలు బలపరచడంతో సిపిఐ అభ్యర్థి భూక్య పద్మావతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. రానున్న ఎన్నికల్లో ఇదే స్పూర్తితో కాంగ్రెస్ సిపిఐ పనిచేస్తుందన్నారు. గెలుపుకు సహకరించిన ఎంపీటీసీలకు రాజకీయ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి, శ్రీనివాసరావు, దుర్గారాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్య దసురు, కుమారి హనుమంతరావు, జక్కుల రాములు, కంచర్ల జమలయ్య, వి పూర్ణచంద్రరావు, భూక్య శ్రీనివాస్, ఎం ధనలక్ష్మి , ఎంపీటీసీలు కసనబోయిన భద్రం, మూడు గణేష్, సిపిఐ మండల నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు, వీర్ల మల్లేష్, వీర్ల దుర్గాప్రసాద్, భాగం శేషభూషణం, భాగం కృష్ణ, బండి రమేష్, మురళి నాగేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల బాధ్యులు, సిపిఐ సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ ఎంపిపి సిపిఐ కైవసం



**ప్రజాపక్షం / ఖమ్మం/ సుజాతనగర్ :** ఉత్కంఠభరితంగా సాగిన మండల ప్రజాపరిషత్ అధ్యక్ష ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థి భూక్యా పద్మావతి గెలుపొందారు. గత నెలలో అప్పటి వరకు ఎంపిపిగా ఉన్న భూక్యా విజయలక్ష్మి అవిశ్వాస తీర్మానం కారణంగా పదవి నుంచి వైదొలిగారు. సోమవారం సుజాత నగర్ మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్ష ఎన్నిక నిర్వహించారు. బిఆర్ఎస్ మండల పరిషత్ అధ్యక్ష స్థానాన్ని నిలుపుకునేందుకు అనేక దొడ్డిదారి ప్రయత్నాలు చేసింది. కానీ సిపిఐ, కాంగ్రెస్ ఎంపిటిసిలు ఐక్యంగా ఉండి సిపిఐకి చెందిన భూక్యా పద్మావతిని మండలాధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. మొత్తం ఎనిమిది మంది ఎంపిటిసి సభ్యులు ఉండగా బత్తుల మానస సమావేశానికి హాజరు కాలేదు. సీతంపేటబంజర్‌కు చెందిన భూక్యా పద్మావతి ఎంపిపిగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఇద్దరు బిఆర్ఎస్ సభ్యులు మినహా మిగిలిన ఐదుగురు సిపిఐకి మద్దతునిచ్చారు. మాజీ ఎంపిపి భూక్యా విజయలక్ష్మి సైతం పద్మావతికి మద్దతు నివ్వడం గమనార్హం. ఎంపిడివో వెంకటలక్ష్మి, ఎన్నికల అధికారి డి. రమేష్ లు పద్మావతి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. చుంచుపల్లి ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, సుజాత నగర్ ఏఎస్ఐ రామకృష్ణ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఎంపిపిని సిపిఐ కైవసం చేసుకోవడంతో మండలంలో సిపిఐకి కొత్త ఊపువచ్చింది. పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు కొత్తగూడెం నియోజక వర్గ వ్యాప్తంగా సిపిఐలో చేరుతున్నారు. సుజాతనగర్ మండలంలో రెండు రోజుల క్రితం పలువురు సర్పంచులు సిపిఐలో చేరిన విషయం విధితమే. కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ఎన్నికైన నాటి నుండి వివిధ పార్టీలకు చెందిన పలువురు సిపిఐలో చేరుతున్నారు. పద్మావతి ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వెలిబుచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా , మండల కార్యదర్శి దస్రు, హన్మంతరావు, జక్కుల రాములు, భూక్యా శ్రీనివాస్, ఎంపిటిసిలు కె. వీరభద్రం, మూడు గణేష్, తాళ్ల వెంకటేశ్వర్లు, బాగం శేషభూషణం తదితరులు పాల్గొన్నారు.

## సీతారామను పూర్తిచేసి సాగునీటిని అందించాలి



### రౌండ్ టేబుల్ సమావేశంలో దొండపాటి

**ప్రజాపక్షం/ ఖమ్మం :** సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలను తక్షణం ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యవసాయ భూములకు అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్ డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సైతం నిధుల కేటాయింపులో వివక్షతను పాటిస్తుందన్నారు. సోమవారం మంచికంటి భవన్‌లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సాగునీటి ప్రాజెక్టులపై రౌండ్ టేండ్ సమావేశం ఏర్పాటు చేశారు. మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేండ్ సమావేశంలో దొండపాటి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పదేళ్లు దుమ్ముగూడెం ప్రాజెక్టు పేరుతో ప్రజలను వంచిస్తే ఆ తర్వాత బిఆర్ఎస్ సీతారామ పేరుతో మరో పదేళ్లు గడిపిందని ఇప్పటికైనా సీతారామను పూర్తి చేసి ఖమ్మంజిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టుకు అనుసంధానం చేయాలని రమేష్ కోరారు. నిధుల కేటాయింపు సరిగ్గా లేకపోవడం వల్లే ప్రాజెక్టు నిర్మాణ పనులు నత్తనడకన నడుస్తున్నాయని రమేష్ ఆరోపించారు. నాగార్జున సాగర్ కాలువ ఎస్కేప్ లాకుల వద్దకు కాలువ నిర్మించి 2024 వ్యవసాయ సీజన్‌కు అందిస్తామని జిల్లా మంత్రులు చెబుతున్నప్పటికీ అది ఆచరణాత్మకంగా లేదన్నారు. సీతారామ నిధుల కేటాయింపు తక్కువగా ఉండడం వల్ల కాంట్రాక్టర్లు పనిని త్వరితగతిన చేయడం లేదన్నారు. మోటార్ల ఏర్పాటు లేకుండా నీటిని ఎత్తిపోయడం సాధ్యం కాదని ప్రజా ప్రతినిధులు గుర్తెరగాలన్నారు. సాగునీటి సాధన కోసం అవసరమైతే ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు, ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, వివిధ ప్రజా సంఘాల నాయకులు మురళి, తాతా భాస్కర్‌రావు, దుగ్గి కృష్ణ, చలపతి రావు, ప్రసాద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** జిల్లా ప్రజలకు, అధికార యంత్రాంగానికి ఉద్యోగులకు, కార్మిక వర్గానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలోకి అడుగెడుతున్న తెలుగు ప్రజలు కొత్త ఏడాదిలో ప్రజలకు ఎలాంటి కష్టాలు రాకుండా సుఖసంతోషాలతో గడపాలని, ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేరాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, యువకులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ఈ లక్ష్యాల సాధనకు శ్రమించాలని సూచించారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జెడ్‌పిటిసి శ్రీలత



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు మండల ప్రజలకు జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగువారి పండగలన్నీ చాలా అద్భుతంగా ఉంటాయని వాటిలో ఉగాది పండుగ ఎంతో గొప్ప పండుగని తెలిపారు. ఉగాది పండుగ రోజున తీపి పులుపు, చేదు, వగరు, ఉప్పుకారంతో తయారు చేసిన పచ్చడిని ప్రజలు ఎంతో ఇష్టంగా తింటారన్నారు. ఉగాది పచ్చడిలాగే మనిషి జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలు ఆనందాలు బాధలన్నిటికీ పచ్చడి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురాగ్యాలతో ఆనందంగా పది కాలాలపాటు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఏడాది అందరికి ఇండ్లలో సిరి నవ్వులు పూయాలని కోరారు. ప్రతి ఒక్కరిపై దేవుని కృప ఉండాలని ఆకాంక్షించారు.

## రంజాన్ తోఫా అందించిన ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం సోదరీమణులకు కమల్ మిత్ర బజాజ్ షోరూమ్ ప్రాంగణంలో సుమారు 300 కుటుంబాలకు రూ. 2 లక్షల విలువైన రంజాన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్ ప్రారంభించారు. సోమవారం విద్యానగర్ రోడ్ లోని మహమ్మద్ షాకీర్ ఇంటి ఆవరణలో ఆయన తనయులు మహమ్మద్ కమల్ పాషా, మహమ్మద్ రహమత్ పాషా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, గాదె చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ గిఫ్ట్స్ అందజేత



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** సారపాక పరిధిలోని బసప్ప క్యాంప్‌లో గల అబూబక్ర్ సిద్ధిక్ మస్జిద్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం కుటుంబాల కు రంజాన్ పండుగ గిఫ్టలను అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం తన సంపాదనలో జకాత్ రూపంలో తమ సంపాదన శుద్ధి చేసుకోవడం కోసం పేద ముస్లిం కుటుంబాలకు అందజేస్తారని, ముస్లిం సిద్ధాంతాలలో నాల్గవది అయిన ఈ జకాత్‌ను పూర్వ కాలం నుంచి ముస్లిం సోదరులు పాటించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మస్జిద్ ప్రెసిడెంట్ గుల్ మొహమ్మద్, ట్రేజరర్ లాల్ మొహమ్మద్, అబ్దుల్ అజీజ్, రసూల్, టిప్పు సుల్తాన్, సాధిక్, మత పెద్దలు పాల్గొన్నారు.

# ఆర్‌కె బార్ అండ్ రెస్టారెంట్‌కు నిబంధనలు వర్తించవా..?



**-24 గంటలు మద్యం అమ్మకాలు చేయవచ్చునా?**
**-అసలు ఆర్‌కె బార్ అండ్ రెస్టారెంట్‌లో ఏం జరుగుతుంది?**
**-బెట్టింగులకు నిలయంగా ఆర్‌కె బార్ అండ్ రెస్టారెంట్**

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని రింగు రోడ్డుకి సమీపంలో రిజర్వాయర్ వెళ్లే దారిలో ఉన్న ఆర్‌కె బార్ అండ్ రెస్టారెంట్ వారికి ఎలాంటి నిబంధనలు అవసరం లేదు. ఈ రెస్టారెంట్‌కి ఎందుకు అంత స్పెషల్ షరతులు వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో బార్ అండ్ రెస్టారెంట్‌లో 24 గంటలు మద్యం అమ్మకాలు కొనసాగుతూనే ఉంటాయి. 12 గంటల వరకు ఒక కౌంటర్, 12 గంటల తర్వాత మరో కౌంటర్ నడవడం ఈ బార్ అండ్ రెస్టారెంట్ స్పెషాలిటీ. ఇటీవల కాలంలో జరుగుతున్న బెట్టింగ్‌లకు కేంద్రంగా ఆర్‌కె బార్ అండ్ రెస్టారెంట్ ఉందని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఈ రెస్టారెంట్‌లో పెద్ద ఎత్తున బెట్టింగ్‌లకు కేంద్రంగా ఎంచుకోనున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికే పెద్ద ఎత్తున వైరాలో గంజాయికి యువత బానిస అవుతుందనే వాదనను వినిపిస్తున్న తరుణంలో రాత్రిపూట ఈ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద పెద్ద ఎత్తున యువత చేరుకోవడం కూడా పలు అనుమానాలకు తావిస్తుంది. ఇటీవల ఎన్నికల కోడ్ వచ్చిన నేపద్యంలో ఈ బార్ అండ్ రెస్టారెంట్‌కు ఎలాంటి కోడ్ కూడా వర్తించదంట. మరి అంత విశేషమేమిటో ఈ బార్ అండ్ రెస్టారెంట్‌లో తెలియాల్సిన అవసరం ఉంది. ఎన్నికల వేళ కోడ్ పాటించకుండా 24 గంటలు మద్యం మ్మకాలు జరుగుతూనే ఉంటావి. ఇది మందు బాబులకు ఒక అడ్డాగా మారింది. క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమయ్యాయి. అంటే బెట్టింగ్ బాబులకు నిలయంగా ఆర్‌కె బార్ అండ్ రెస్టారెంట్. అసలు ఇక్కడ ఏం జరుగుతుంది అనేది కూడా ఇప్పుడు ఒక ప్రశ్నార్ధకంగా మారింది. ఎందుకంటే యువతను భారీగా ఈ రెస్టారెంట్ ఎందుకు ఆకర్షిస్తుంది. ఇక్కడ ప్రత్యేకతలు ఏమైనా ఉన్నాయా అంటే అవుతు అని ప్రసారం జరుగుతుంది. ఎందుకంటే ఇక్కడ రెడు ప్రత్యేకతలు. ఈ బార్ అండ్ రెస్టారెంట్‌లో ఉన్నాయని పలువురు నోట వినిపిస్తుంది. ఒకటి ఏ సమయంలోనైనా రాత్రైనక, పగలెనక ఇక్కడ మద్యం అమ్మకాలు జరుగుతాయి. రెండు బెట్టింగ్‌లు పెట్టుకోవాలంటే ఓ్రపశాంతమైన అడ్డాగా ఈ బార్ అండ్ రెస్టారెంట్ ఉందనిఆరోపణలు వినిపిస్తున్నాయి. కాని ఈ రెస్టారెంట్‌లో పెద్ద ఎత్తున రాత్రిపూట మద్యం విక్రయాలు జరగడం వెనుక ఆంతర్యం ఏమిటి, 18 సంవత్సరాలు నుండి 25 సంవత్సరాలు యువతను ఈ బార్ అండ్ రెస్టారెంట్ ఆకర్షితులవుతున్నారు. ఇంకేమైనా విక్రయాలు ఇక్కడ జరుగుతున్నాయా అనేది కూడా చర్చనీయాంశంగా మారింది. 24 గంటలు విక్రయాలకు ఎక్సైజ్ శాఖ నుంచి ఏమైనా అనుమతులు తీసుకున్నారా అనేది తెలియాల్సి ఉంది. అధికార యంత్రాంగం నిబందనలకు విరుద్దంగా 24 గంటలు మద్యం విక్రయాలు జరుగుతూ ఉన్న ఆర్‌కె బార్ అండ్ రెస్టారెంట్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.

# ఫనితి వరలక్ష్మికి మంత్రి పొంగులేటి నివాళి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి 7వ వార్డు కౌన్సిలర్ ఫణితి ఉషా సైదులు, నాగార్జున తల్లి ఫణితి వరలక్ష్మి మరణించిన విషయం తెలుసుకున్న తెలంగాణ రెవెన్యూ, గృహ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారి ఇంటికెళ్లి ఫణితి వరలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఫనితి సైదులు మంత్రి పొంగులేటి ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళదుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రారాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ జైపాల్, వైరా మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బిడికె.రత్నం, మచ్చా బుజ్జి, దాసరి దానియేలు, కొణిజర్ల ఎంపిపి గోసు మధు, మిట్టపల్లి నాగి, సూర్యదేవర శ్రీధర్, చెరుకూరి కిరణ్, జాలాది రామకృష్ణ, పెద్దప్రోలు లక్ష్మయ్య, గన్నవరం కోటిరెడ్డి, శ్రీరామనేని తిరుపతిరావు, దొడ్డా పుల్లయ్య, మచ్చా రామారావు, బోళ్ళ గంగారావు, జవ్వాజి నాగరాజు, చల్లా సతీష్, పోటు మధు, వేముల రత్నాకర్, పోలా శ్రీనివాసరావు, కౌన్సిలర్ లక్ష్మీబాయి, కన్నెగంటి హుస్సేన్, నంద్రు నాగరాజు, రాము, దారా వెంకన్న, చెరుకూరి శ్రీనివాసరావు, సరిపూడి కోటేశ్వరరావు, రేచర్ల వెంకటేష్, కంద్రా శ్రీను, బీక్యా తదితరులు పాల్గొన్నారు.

# కోటమైసమ్మ జాతరను ప్రారంభించిన ఎంఎల్‌ఏ కనకయ్య



**ప్రజాపక్షం/కామేపల్లి:** మండల పరిధిలోని కొత్త లింగాల క్రాస్ రోడ్డులో గల శ్రీశ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా నిర్వహించే కోటమైసమ్మ జాతరను ఇల్లందు ఎంఎల్‌ఏ కోరం కనకయ్య సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి, అమ్మవారి దీవెనలను తీసుకొని, తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలోనే గుడి నిర్మాణం పూర్తి చేసి అమ్మవారిని ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తామని, భక్తులకు హామీ ఇచ్చారు. ఈ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, నూతన ప్రభుత్వం ప్రతిపేదవారికి, సాయ పడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, స్థానిక ఎంపిటిసి సభ్యులు రాంరెడ్డి జగన్నాథ్‌రెడ్డి, డిసిసిడి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, సొసైటీ ఛైర్మన్ గుజ్జరపూడి రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రడబోతు గోపిరెడ్డి, ఎంపిటిసి సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, గబ్రు నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, మండల బిసి సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, కిసాన్ సెల్ అధ్యక్షులు మరికొల్లు సైదులు, మహిళా అధ్యక్షురాలు ధరావత్ అనురాధ, మాజీ సర్పంచులు కిన్నెర నాగయ్య, కోడెం సులోచన, ధరావత్ రాంజీ నాయర్, ధరవాత్ బాలు, మాలోతు రామచందర్, ఇట్ట శ్రీనివాస్, మాజీ ఎంపిటిసిలు మాలోత్ సరిరాం నాయక్, జర్పుల లక్ష్మణ్‌నాయక్, సపావట్ శంకర్, రాయల లక్ష్మయ్య, భూక్య శ్రీరామ్, కొర్ర రాములు, గడ్డి కొప్పుల నారాయణరెడ్డి, చామంతుల విశ్వనాథం, ఇమ్మడి రామనాథం, కాట్రాల వీరబాబు, సత్తి వీరబాబు, దొడ్డ వేణు, కన్నెబోయిన శ్రీనివాస్, బొరి గొర్ల సురేష్, కమటం వెంకటేశ్వర్లు, పండగ కోటేశ్వరరావు, తోటకూరి సత్యం, సిరిపురపు రవి, గాడిపెల్లి నరసయ్య, రాయల విజయ్, ఆదివాసీ నాయకులు ఆరెం రవి, హెచ్ బ్రహ్మం, రాయల కోటయ్య, తోటకూరి శ్రీనివాసరావు, భట్టు నాను, గుగులోత్ గోపి, మాలోత్ భావుసింగ్, మాలోతు ప్రేమ్‌కుమార్, మేకల అశోక్, దేవుళ్ళ నాగేశ్వరరావు, దేవుళ్ళ సీతారాములు, పాస్టర్ ప్రభుదాస్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# 15న మావోయిస్టుల ఐదు రాష్ట్రాల బంద్

**- లేఖ విడుదల చేసిన మావోయిస్టులు**
**- సుకుమాలో ఆరుగురు మావోయిస్టులు అరెస్ట్**
**- భారీగా పేలుడు సామగ్రి స్వాధీనం**

**ప్రజాపక్షం/భద్రాచలం :** అడవుల్లో వరసు ఎన్ కౌంటర్లకు నిరసనగా మావోయిస్టు పార్టీ ఈనెల 15న తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర, ఒడిస్సా ఐదు రాష్ట్రాల బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ సెంట్రల్ రీజనల్ బ్యూరో , సెంట్రల్ కమిటీ ప్రతినిధి సోమవారం లేఖ విడుదల చేశారు. దోపిడీ పాలక వర్గం ఉద్యమాన్ని తుప్పి వేసేందుకు చూస్తోందని, జనవరి 1 నుండి ఇప్పటి వరకు 50 మంది మావోయిస్టులు చనిపోయారని, గత నెల్లో పదిహేను రోజుల్లోనే 22 మంది దారుణ హత్యకు గురైనట్లు ఆరోపించారు. ఆధునిక ఆయుధాలతో డ్రోన్‌లు, హెలీకాప్టర్లు ద్వారా దాడులు జపుతున్నారని ఆరోపించారు. అడవుల్లో పోలీసులు సోదాలు చేస్తూ యువతను చంపేస్తున్నారని, అడవుల్లో పోలీసులకు కనిపించిన వారిని మావోయిస్టులుగా చిత్రీకరిస్తూ, వారి వద్ద నుండి ఆయుధాలు స్వాదీనం చేసుకున్నట్లు కట్టుకథలు అల్లుతున్నారని ఆరోపించారు. తక్షణమే అడవుల్లో యుద్ధాన్ని ఆపాలని, మోహరించిన బలగాలను వెనక్కు పంపాలని డిమాండ్ చేశారు. బంద్ విజయవంతం చేయాలని, బంద్‌లో నిత్యవసరాల సేవలకు మినహాయింపు ఉంటుందని ప్రతాప్ లేఖలో పేర్కొన్నారు. సుకుమా జిల్లా కిష్టారం పరిధిలోని దొండమార్క, దబ్బమార్క అడవుల్లో రెండు చోట్ల ఆయుధాలు స్వాదీనం చేసుకుని ఆరుగురుని అదుపులోనికి తీసుకున్నారు.

# నన్ను గెలిపించండీ.. ఐదు పంచాయతీలను తెలంగాణలోకి తెస్తా...

**- ఎంపి అభ్యర్థి పోరిక బలరాం నాయక్**



**ప్రజాపక్షం/భద్రాచలం :** తనను రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే మహబాబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ఆంధ్రలో విలీనమైన పిచుకలపాడు,కన్నాయిగూడెం, పురుషోత్తపట్నం, నెల్లిపాక, ఎటపాక పంచాయితీలను తిరిగి తెలంగాణలో కలిపేందుకు పాటుపడతానని మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ తెలిపారు. సోమవారం భద్రాచలం వచ్చిన ఆయన మాట్లాడుతూ తుక్కుగూడ సాక్షిగా రాహూల్ గాంధీ ప్రకటించిన ప్రతీ హామీని అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అధికారంలోనికి వచ్చిన బిజేపి పార్టీ భద్రాచలానికి తీవ్ర అన్యాయం చేసిందని, కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోనికి వచ్చిన వెంటనే ఆదుపంచాయితీలు తెలంగాణలో విలీనం చేస్తామని, ఇదే అంశాన్ని మ్యానిపెస్టోలో పెట్టామని ఆయన స్పష్టం చేశారు.

# వైరా మున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కారానికి హెల్ప్‌లైన్ ఏర్పాటు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో వేసవికాలం నేపద్యంలో త్రాగునీటి సమస్యను అరికట్టేందుకు మున్సిపాలిటీలో ప్రత్యేక హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపాల్ కమీషనర్ వేణు తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ ప్రత్యేక త్రాగునీటి హెల్ప్‌లైన్ కౌంటర్‌ను ఆయన ప్రారంభించారు. హెల్ప్‌లైన్ నెంబర్ 9666926606, 9705280213, 8008491683 నెంబర్‌లకు ఫోన్ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ వేణు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఏ ప్రాంతంలో అయినా త్రాగునీటి సమస్య ఏర్పడి ఉంటేప్రజలు తక్షణమే త్రాగునీటి హెల్ప్‌లైన్ నెంబర్లకు ఫోన్ చేసి సమస్యను వివరించాలని తెలిపారు. అదేవిధంగా నిత్యం మున్సిపాలిటీలో త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు ఎలాంటి ఎద్దడి రాకుండా ఉండేవిధంగా ఇద్దరిని ప్రత్యేకంగా నియమించడం జరిగిందని, ఆ ఇద్దరు వ్యక్తులు నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ ఉంటారని ప్రజలు నీటి సమస్యను త్రాగునీటి ఇబ్బంది కలిగిన ప్రాంతాన్ని వెంటనే మున్సిపాలిటీ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముందస్తుగా వైరా మున్సిపాలిటీలో త్రాగునీటి హెల్ప్‌లైన్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుడా త్రాగునీరు అందించేందుకు కృషి చేయడమే వైరా మున్సిపాలిటీ ధ్యేయం అని కమీషనర్ సిహెచ్.వేణు తెలిపారు.

# దద్దరిల్లుతున్న దండకారణ్యం





- నాలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో వరుస ఘటనలు
- ఎన్‌కౌంటర్లలో మృతి చెందుతున్న మావోయిస్టులు
- అనుక్షణం భయం..భయం...
- ఈనెల 15 మావోయిస్టుల ఐదు రాష్ట్రాల బంద్





**ప్రజాపక్షం/భద్రాచలం :** మావోయిస్టుల సమాంతర పాలన సాగే దండకారణ్యం తుపాకుల మోతతో దద్దరిల్లుతోంది. గత కొన్ని నెలలుగా సరిహద్దు రాష్ట్రాల్లో భీకర యుద్ధ వాతారవరణం నెలకొంది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లోని దండకారణ్యపు ఆకుపచ్చని దారులు నెత్తురోడుతున్నాయి. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో గత ఏడాదిఅసెంబ్లీ ఎన్నికల వాతావరణం నుండి మొదలైన అలజడి నిత్యం కొనసాగుతూ లోక్‌సభ ఎన్నికల సమీపిస్తున్న వేళ మరింత ఎక్కువైంది. ఈ ఏడాది జనవరి నుండి మొదలుకుని నాలుగు రాష్ట్రాల్లో 10కి పైగా ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకున్నాయి.

**జనవరి నుండి....**

అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత జనవరి మాసంలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు హతమవగా పదుల సంఖ్యలో గాయాలపాలయ్యారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో గల బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నెంద్ర అటవీ ప్రాంతంలో పోలీసులకు, మావోయిస్టులకు నడుమ భారీ ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ ప్రహార్‌లో భాగంగా కూంబింగ్ నిర్వహిస్తుండగా భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ సంఘటనలో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. మిగతా వారు ప్రాణాలు కాపాడుకునేందుకు అడవుల్లోనికి జారుకున్నారు. ఘటనా స్థలం నుండి భారీ ఆయుధాలు, పేలుడు పదార్థాలు, విప్లవ సాహిత్యం, కిట్‌బ్యాగులు స్వాదీనం చేసుకున్నారు. మరో ఘటనలో గొల్లపల్లి కిష్టారం అటవీ ప్రాంతాల్లో కూంబింగ్‌లో భాగంగా మావోయిస్టుల స్థావరాలు ధ్వసం చేశారు. కుంట, కిష్టారం మావోయిస్టు ఏరియా కమిటీకి చెందిన క్యాంపులను 207 సిఆర్‌పిఎఫ్ బలగాలు, డిఆర్‌డి బలగాలు బురకలంక అటవీ ప్రాంతంలో మావోయిస్టు సామాగ్రి ధ్వంసం చేశారు. ఇదే నెల్లో ఛత్తీసగఢ్‌లోని బీజాపూర్ జిల్లా టేకులగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో జోనగూడఅలిగూడ అటవీ ప్రాతంల్లో పోలీసులపై మావోయిస్టులు మెరుపుదాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ముగ్గురు జవాన్లు ప్రాణాలు కోల్పోగా, 14 మంది గాయాలపాలయ్యారు. ఈ ఘటన జరిగిన రెండు రోజులకే సిఆర్‌పిఎఫ్, కోబ్రా బలగాల బెటాలియన్లపై మావోయిస్టులు రాకెట్ లాంఛర్లతో దాడికి పూనుకున్నారు. ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లక పోవడం విశేషం. పేలుళ్ల ఉనంతరం భద్రతా బలగాలు గాలింపు చర్యల్లో వందలాది రాకెట్ లాంఛర్ల, మందు పాతరలు కనిపించాయి. అదే సమయంలో భైరంగఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తక్లేడు గ్రామ సమీపంలో మావోయిస్టుల స్వరంగ మార్గాలను బలగాలు కనుగొన్నాయి. ఈ స్వరంగ మార్గాలు మనుషులు విశాలంగా నడిచేంతగా ఉండటంతో పాటు లోపలి భాగంగా బూబి ట్రూప్ అమర్చి ఉండటాన్ని గమనించి వాటిని తొలగించి మార్గాలను మూసేశారు. ఆ సమీపంలో మావోయిస్టుల మూడు స్థూపాలను పోలీసులు ధ్వంసం చేశారు. ఈ వరుస ఘటనల అనంతరం గిరిజన ప్రాంతాలను సిఆర్‌పిఎఫ్, ఎస్‌టిఎఫ్, డిఆర్‌డి, కోబ్రా బలగాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఇక ఫిబ్రవరి నెల 25న బీజాపూర్ జిల్లాలోని మిర్తురు పోలీస్ స్టేషన్ పరిధిలో కూంబింగ్ చేస్తుండగా బెచాపాల్‌బిపండాపారా గ్రామాల మధ్య మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ బాంబు పేలి ఒక జావన్ అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో బీజాపూర్ జిల్లాలోని జంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలో తుంగలి ఛోటే తుంగలి ప్రాంతాల్లో ప్లాటూన్ కమాండర్ ఆఫ్ కంపెని 2, జనతా సర్కార్ ప్రెసిడెంట్ భైరామ్‌గఢ్ ఏరియా కమిటికి చెందిన సుమారు 50 మంది మావోయిస్టులు ఉన్నారనే సమాచారం మేరకు గాలింపు చర్యలు చేపట్టగా కొలమర్క అడవుల్లో ఎన్ కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. సరిగ్గా ఐదు రోజులు గడవక ముందే ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడబీజాపూర్ సరిహద్దున గల పిడియా అడవుల్లో ఎన్‌కౌంటర్ ఇద్రుఉ మావోయిస్టులు మృతి చెందగా, అదే ప్రాంతంలో మావోయిస్టులు పేల్చిన ల్యాండ్ మైన్ వల్ల ఇద్దరు జవాన్లకు గాయాలయాయ్యి. హోలీ పండుగ నాడు జీజాపూర్ జిల్లా బాసగుప్ప పోలీస్ క్యాంపుకు సుమారు 200 మీటర్ల దఊరంలో ముగ్గురు గ్రామస్తులు హత్యకు గురయ్యారు. ఆ మరుసటి రోజే దండకారణ్యంలోని బీజాపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో మళ్లీ ఎదురుకాల్పులు జరగా ప్లాటూన్ కమాండర్‌తో పాటు ఆరుగురు మావోయిస్టులు మృత్యువాత పడ్డారు. బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిప్పూరుభట్టి అటవీ ప్రాంతంలోని తాలిపేరు నది ఒడ్డున మావోయిస్టులు ప్లీనరీ నిర్వహిస్తున్నారనే కోవర్టు సమాచారంతో సిఆర్‌పిఎఫ్, కోబ్రా, డిఆర్‌డి బలగాలు ముమ్మర గాలింపు చేపట్టాయి. ఈ సందర్భంగా తాలిపేరు నది ఒడ్డున చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. నారాయణపూర్ జిల్లా చోటే డోంగ్రే పోలీ స్టేషన్ పరిధిలోని కేడినార్‌బికటిమట్టు గ్రామాల మధ్య రహదారిపై మావోయిస్టులు పెద్ద ఎత్తున కందకాలు తవ్వి కిలోమీటర్ల పరిధిలో భారీ వృక్షాలను నరికి రోడ్డుకు అడ్డంగా పడేశారు. తవ్విన కందలాల్లో ఐఇడి బాంబులను అమర్చారు. అడవుల్లో పోలీస్ క్యాంపులు ఎత్తివేయాలని కోరుతూ పలు చోట్ల బ్యానర్లు కట్టారు. మావోయిస్టుల ఆధ్వర్యంలో నడుస్తున్న జనతన సర్కార్‌ను రక్షించుకోవాలని పిలుపుతో బ్యానర్లు వెలిశాయి. వరుస ఎన్‌కౌంటర్లకు నిరసనగా మార్చి 30న మావోయిస్టులు బంద్‌కు పిలుపనిచ్చారు. ఆ తర్వాతి రోజు ఛత్తీస్‌గఢ్‌మహారాష్ట్ర సరిహద్దుల్లో పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులు హతమార్చారు. ఆ తర్వాత పోలీసులు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో మొత్తం 13 మంది మావోయిస్టులు చనిపోయారు. భారీ సంఖ్యలో మావోయిస్టులకు గాయాలయ్యాయి. కగా గడిచిన శనివారం బీజాపూర్ జిల్లా పూజారీకాంకేరీ జిల్లా జిల్లాలోని కర్రిగుట్ట అడవుల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఓ ప్రక్క మావోయిస్టులు ఏరివేతకు అడవుల్లో ముమ్మర గాలింపు చర్యలు జరుగుతుండగా, వాటిని తిప్పి కొట్టేందుకు మావోయిస్టులు సైతం వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో సరిహద్దు అటవీ ప్రాంతాల్లో యుద్ధ వాతావరణం నెలకొంది. దీంతో అనుక్షణం భయం భయంతో గిరిజన గ్రామాలు బీతిల్లిపోతున్నాయి. ఓ ప్రక్క పోలీబలగాలు గాలింపు చర్యలు, మరో ప్రక్క ఉనికి చాటుచేకునేందుకు మావోయిస్టులు జరిపే దాడుల సందర్భంగా లోక్‌సభ ఎన్నికలు ఆయా రాష్ట్రాల్లో ఎంత మేరకు ప్రశాంతంగా జరుగుతాయో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఐదు రాష్ట్రాల బంద్...**

వరుస ఘటనకు నిరసనగా మావోయిస్టు పార్టీ ఈనెల 15న తెలంగాణఛత్తీస్‌గఢ్ ఆంధ్రప్రదేశ్‌మహారాష్ట్ర ఒడిస్సా రాష్ట్రాల బంద్‌కు పిలుపునిచ్చింది. దీంతో పోలీసు బలగాలు అప్రమత్తం అయ్యాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తూనే అడవుల్లో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఇదిలా ఉండగా సోమవారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా అటవీ ప్రాంతంలో మావోయిస్టుల డంప్‌ను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. అదేప్రాంతంలో ఆరుగురు మావోయిస్టులను అరెస్టు చేశారు.

---

## శాస్త్రోక్తంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి పొంగళ్ళ జాతర

- ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి బలరాం నాయక్



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధిలోని గాంధీనగర్‌లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ వారి దేవాలయంలో 4వ పొంగళ్ళ జాతర మహోత్సవాలు సోమవారం శాస్త్రోక్తంగా మూడు రోజులు జరిగే ఈ పొంగళ్ళ జాతర మహోత్సవాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఇతి బాధలు, ఎటువంటి వ్యాధి బాధలు పడకుండా పాడి పంటలతో రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారికి పొంగళ్ళు సమర్పిస్తారు. ఈ పొంగళ్ళ మహోత్సవంలో ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు వచ్చి అమ్మవారికి పొంగళ్ళు సమర్పిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆలయ కమిటీ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా మంచినీటి సదుపాయం వంటి మౌళిక సదుపాయాలను సమకూర్చారు. ఈనేపథ్యంలో సోమవారం కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాలయం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన కమిటీ సభ్యులు మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. దేవస్థానం ఆవరణంఓలకి రాగానే ఆలయ ప్రధాన అర్చకులు వెల్ది శివసాయికుమార్ శర్మ వరివట్టం కట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గోత్రనామార్చన చేసి అమ్మవారి తీర్థ ప్రసాద వితరణ గావించారు. అనంతరం శ్రీ కనకదుర్గమ్మ చిత్రపటాన్ని కమిటీ సభ్యులు చేతుల మీదుగా బహూకరించారు. ఈ సందర్భంగా బలరాంనాయక్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలవాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు బాధ్యత నిర్వహించేలా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు అజ్మీరా రాంజీనాయక్, అధ్యక్షులు పప్పు కుమారస్వామి, ఉపాధ్యక్షులు సిలివేరు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సిలివేరు వీరాంజనేయులు, సహాయ కార్యదర్శి నాగులంచ రమేష్, కార్యవర్గ సభ్యులు భూక్య రమేష్, కర్రి జగన్నాధరావు, పాలిన రమేష్, కానూరి మోహన్‌రావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడికి చర్యలు చేపట్టాలి

- ఆర్‌డబ్ల్యూఎస్ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** వేసవి తాగునీటి యద్దడి తలెత్తకుండా అధికార యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలాతో కలిసి ఆయన అశ్వాపురం మండల పరిధిలోని కమ్మరిగూడెం వద్ద ఉన్న మిషన భగీరధ ఇన్‌టేక్ వెల్‌ను సందర్శించి గోదావరి నీటి నిల్వలను పరిశీలించారు. నీటి సరఫరా, మోటర్లా వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రథంగుట్ట వాటర్ ట్రీట్మెంట్ ప్లాంటు పనితీరును పరిశీలించారు. నీటి సరఫరా పనితీరు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడే ఉన్న గిరిజనులతో మాట్లాడుతూ తాగునీరు అందుతుందా లేదా అని అడిగారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాగునీటి సరఫరాపై అధికారులు పక్కా ప్రణాళికతో ఉండాలన్నారు. ఈ సందర్భంగా నీటి సరఫరాకు నూతన విధానాన్ని ప్రవేశపెట్టిన కలెక్టర్‌ను అభినందించారు. నీటి పరిశుభ్రం చేసిన తర్వాతే సరఫరా చేయాలని సూచించారు. నిరంతర పర్యవేక్షణ చేస్తూ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నీటి సరఫరాకు తలెత్తే ప్రతీ అంశాన్ని అధిగమించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ ప్రతీక్ జైన్‌తో పాటు అధికారులు కృష్ణగౌడ్,. కృపాకర్ రెడ్డి, శ్రీనివాస్, సదాశివకుమార్, విద్యాచందన, బాలు, తిరుమలేష్, కమీషనర్లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భద్రాద్రిలో నేటి నుండి శ్రీరామ నవమి

# తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు



- నిత్యకళ్యాణాలు, దర్బారుసేవలు రద్దు
- 16న వైభవంగా ఎదుర్కోలు ఉత్సవం
- 17న శ్రీరామ నవమి, 18న పట్టాభిషేకం
- విద్యుత్ దీపాలతో వెలిగిపోతున్న రామాలయం
- పట్టణంలో భక్తుల స్వాగత ద్వారాలు
- శరవేగంగా సాగుతున్న పనులు



**ప్రజాపక్షం/భద్రాచలం :** దక్షిణ అయోధ్య భద్రాచలంలో శ్రీరామ నవమి సందడి మొదలైంది. నేటి నుండి ఈనెల 23వ తేది వరకు పవిత్ర దివ్య క్షేత్రంలో వసంతపక్ష తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా భద్రాద్రి పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నిత్యకళ్యాణాలు, దర్బారు సేవలు, పవళింపు సేవలు రద్దు చేశారు.

**నేటి నుండి...**

నేటి నుండి తిరుకల్యాణ మహోత్సవాలు సందర్భంగా క్రోది నామ సం. ఉగాది సందర్భంగా ఉత్సవ అంకురార్పణ నిర్వహిస్తారు. అనంతరం ఉగాధి ప్రసాదం పంపిణీ చేసి, పంచాగశ్రవణం వినిపిస్తారు.

13వ తేది సార్వభౌమవాహన సేవ, 14వ తేది గరుఢధ్వజ పఠలేఖనం, 15న అగ్నిప్రతిష్ట, ధ్వజారోహణం, హనుమాద్ సేవ, 16న గరుడ వాహన సేవ, ఎదుర్కోలు ఉత్సవం నిర్వహిస్తారు.

**17న పెళ్లి ...**

అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణ వేడుక నిర్వహిస్తారు. ఈసందర్భంగా దేశ నలు మూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున భద్రాచలం తరలిరానున్నారు. ఉదయం 10.30 గం.నుండి ప్రారంభమయ్యే పెళ్లి తంతు మధ్యాహ్నం 12.30గం.లకు ముగుస్తుంది. ఈ సందర్భంగా శ్రీరామ పునర్వసు దీక్షలు ప్రారంభించి స్వామివారిని చంద్ర ప్రభ వాహన సేవ నిర్వహిస్తారు. 18వ తేది రాజాధిరాజు శ్రీరామ చంద్ర ప్రభుల వారికి పట్టాభిషేక మహోత్సవం జరిపిస్తారు. రాత్రికి సతస్యం, హంసవాహన సేవ నిర్వహిస్తారు. రథోత్సవం నిర్వహిస్తారు. 19న హంసవాహన సేవ, 20న అశ్వవాహన సేవ, 21న ఊంజల్ సేవ, 22 గజవాహన సేవ, 23న చక్రతీర్థం, పూర్ణాహుతి, శేషవాహన సేవ, ధ్వజారోహణం, దేవతోద్వాసనం, ద్వాదశ ప్రదిక్షణలు, పుష్పయాగం, బ్రహ్మోత్సవాల సమాప్తి పూజ నిర్వహిస్తారు.

**శరవేగంగా పనులు...**

శ్రీరామవవమి సందర్భంగా భద్రాచలంలో పెళ్లి పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ చుట్టుప్రకారాలకు రంగులు అద్దారు. గాలిగోపురంతోపాటు ఆలయం నలువైపులా, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు అలంకరించారు. విద్యుత్ దీపా కాంతులతో రామాలయ పరిసరాల్లో పండుగ శోభ ఉట్టిపడుతోంది. పట్టణంలో పారిశుద్య పనులు చకచకా చేస్తున్నారు. గోదావరి తీరంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శుభ్ర పరుస్తున్నారు. తాత్కాలిక వసతి సదుపాయాలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు, వ్యాపార సముదాయాలకు కూడా విద్యుత్ దీపాలు వెలిగిస్తున్నారు. పట్టణంలోని బ్రిడ్జీ సెంటర్, పార్కు ఏరియా, కూనవరం, చర్ల రోడ్‌లలో స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు.













